BALAGAM TV

బలగం

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ శనివారం 18 సెప్టెంబర్-2026 balagamtv100@gmail.com పేజీలు-8


## నిజామాబాద్‌లో విషాదం..



వివరాలు 2లో..

## గురుకుల టెండర్లలో 900 కోట్ల కుంభకోణం



- సరుకుల సరఫరా టెండర్లలో అక్రమాలు
- విద్యార్థుల ఆరోగ్యంతో సర్కార్ చెలగాటం
- బ్లాక్‌లిస్టులో పెట్టిన నాకాఫ్‌కు బాధ్యతలా?
- ఆ సంస్థను తొలగించేవరకూ పోరాటం
- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్

హైదరాబాద్,సెప్టెంబర్-17: రాష్ట్రంలోని గురుకులాల్లో సుమారు 15 లక్షల మంది విద్యార్థుల ఆరోగ్యంతో రేవంత్ సర్కార్ చెలగాటమాడుతున్నదని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండి పడ్డారు. తెలంగాణభవన్‌లో గురువారం ఆయన బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షుడు తుంగ బాలు, నాయకులు ఆర్ శివకు మార్, కొమ్మనబోయిన సైదులుయాదవ్, ఇబ్రహీంలతో కలిసి మీడియాతో మాట్లాడారు. గురుకులాల ప్రిన్సిపాళ్ల సలహాలు, సూచనలు తీసుకోకుండానే ఏకపక్షంగా సరుకుల సరఫరా బాధ్యతను నాకాఫ్‌కు అప్పగించడం ఏందని ప్రశ్నించారు. గురుకులాలకు సరఫరా అయ్యే వస్తువుల్లో గతంలోనే సుమారు రూ.2 వేల కోట్ల కుంభకోణాన్ని తాము బయటపెట్టామని చెప్పారు. ఇప్పుడు విద్యార్థుల ఆహారంలో ఉపయోగించే వస్తువుల సరఫరాలో సుమారు రూ.900కోట్ల విలువైన టెండర్లకు తెరతీశారని మండిపడ్డారు. గతంలో జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ పర్చేస్ కమిటీలు(డీపీసీలు) కలెక్టర్ల ఆధ్వర్యంలో నాణ్యమైన ఆహార పదార్థాలను కొనుగోలు చేసి విద్యార్థులకు అందించేవారని చెప్పారు. ప్రస్తుతం ఆహార సరఫరా వ్యవస్థను కేంద్రీకృతం చేశారని, ఒకే సరఫరాదారు ద్వారా లక్షలాది మంది గురుకుల విద్యార్థులకు ఆహారం అందించే విధానం తీసుకొస్తున్నారని మండిపడ్డారు. నేషనల్ కోఆపరేటివ్ అగ్రికల్చరల్ సొసైటీస్ ఫెడరేషన్ (నాకాఫ్) అనే సంస్థకు ఈ అవకాశం కల్పిస్తున్నారని విమర్శించారు. ఆఫ్రికా నుంచి పప్పు గతంలో తాండూరు కందిపప్పు వంటి నాణ్యమైన స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యం ఉండేదని, మిగతా 2లో..

## ఆస్తుల లెక్కలు తేల్చుదామా..

- సుప్రీంకోర్టు సీజేకు లేఖ రాయాలి..
- రేవంత్‌పై కేటీఆర్ ఆగ్రహం



హైదరాబాద్,సెప్టెంబర్-17: కేసీఆర్ ఫామ్‌హౌస్ వెయ్యి ఎకరాలని పదే పదే అబద్ధాలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వెంటనే తప్పు ఒప్పుకొని క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. 'ఫామ్‌హౌస్ 67 ఎకరాలేనని ఒప్పుకొన్న నువ్వు మిగతా 933 ఎకరాలను ఏం చేసినవ్? 22-ఏలో పెట్టి కబ్జాపెట్టినవా?' అని సూటిగా ప్రశ్నించారు. వాటిని చూపితే ప్రభుత్వానికే రాసిస్తామని తేల్చిచెప్పారు. రేవంత్‌రెడ్డి రాజకీయ జీవితంలో దీనిని మించిన సెల్ఫ్‌గోల్ మరొకటి లేదని దెప్పిపొడిచారు. 'రేవంత్‌రెడ్డి.. నీకు చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ పుట్టిన 1954 నుంచి ఇప్పటివరకు సంపాదించిన ఆస్తులు.. నువ్వు పుట్టినప్పటి నుంచి ఇప్పటిదాకా కూడబెట్టుకున్న ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణకు సిద్ధమా?' అని సవాల్ విసిరారు. ధైర్యముంటే వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ రాయాలని డిమాండ్ చేశారు. విచారణలో తాము తప్పుచేసినట్టు తేలితే ఏ శిక్షకైనా సిద్ధమని ప్రకటించారు. గురువారం తెలంగాణ భవన్‌లో పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు

## టీపీసీసీ చీఫ్‌పై హరీశ్‌రావు పరువు నష్టం దావా!

- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌పై కూడా కేసు
- క్షుద్రపూజలంటూ నిరాధార ఆరోపణలపై న్యాయపోరాటం



హైదరాబాద్,సెప్టెంబర్-17: క్షుద్రపూజలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు చేసిన నిరాధార ఆరోపణలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీశ్‌రావు న్యాయపోరాటానికి దిగారు. తన పరువుప్రతిష్టలకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, శాసనమండలి ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్‌పై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో గురువారం క్రిమినల్ పరువు నష్టం దావాలు దాఖలు చేశారు. హరీశ్‌రావు తరఫున ఆయన న్యాయవాదులు కోర్టులో రెండు వేర్వేరు ప్రైవేట్ ఫిర్యాదులను నమోదు చేశారు. అనంతరం న్యాయవాదులు నాంపల్లి కోర్టు ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే హరీశ్‌రావు ఇమేజ్‌ను దెబ్బతీయాలనే దురుద్దేశంతో క్షుద్ర పూజలంటూ దిగజారుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. ఆ ఇద్దరు నేతలు బహిరంగంగా, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, తమ అనుచిత వ్యాఖ్యల ను తక్షణమే వెనకి తీసుకోవాలని

## నాంపల్లి కోర్టుకు కేటీఆర్..



- ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో విచారణ

హైదరాబాద్,సెప్టెంబర్-17: ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. విచారణ నిమిత్తం శుక్రవారం ఉదయం ఆయన కోర్టుకు వచ్చారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. విచారణ నిమిత్తం శుక్రవారం ఉదయం ఆయన కోర్టుకు వచ్చారు. కేటీఆర్ వెంట పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, కార్యకర్తలు కోర్టు వద్దకు తరలివచ్చారు.

## మున్సిపల్ కమిషనర్ శశిధర్‌కు నెల జైలు



మిగతా 2లో..

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు..



- ముగ్గురు విద్యుత్ శాఖ సిబ్బంది మృతి..
- ఇద్దరికి తీవ్ర గాయాలు

మిగతా 2లో..

## యూపీఐ ట్యాక్స్‌పై ప్రజాగ్రహం..

- సోషల్‌మీడియాలో పేలుతున్న సెటైర్లు




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17: రూ.2,000, అంతకంటే ఎక్కువ విలువైన నిర్దిష్ట యూపీఐ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్(ఎండీఆర్0 చార్జీలను అనుమతించాలని బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై విపక్షాల నుంచే కాక సొంత పార్టీకి చెందిన క్షేత్రస్థాయి కార్యకర్తల నుంచి సైతం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆన్‌లైన్ వేదికల ద్వారా పదేపదే తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసే బీజేపీ ప్రముఖ సోషల్ మీడియా సైనికులలో ఒకరైన రిషి బెగ్రీ యూపీఐ చెల్లింపులను ఉచితంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని అర్థించారు. నగదు ముద్రణతో పోలిస్తే తక్కువ ఖర్చుతో కూడుకున్నది, పన్ను వసూళ్లను పెంచడంలో సహాయపడేది కాబట్టి యూపీఐని ఉచితం గానే కొనసాగించాలి అని బెగ్రీ ఎక్స్ పోస్ట్‌లో కోరారు. యూపీఐ ప్రజా ప్రయోజనమని, దానిని లాభార్జన సాధనంగా ఉపయోగించ కూడదని ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా ఉన్న స్వదేశీ జాగరణ్ మంచ్ జాతీయ సహ కన్వీనర్ అశ్వీ మహాజన్ ది ప్రింట్‌లో ప్రచురితమైన ఒక వ్యాసంలో వాదించారు. ప్రతిపాదిత ఎండీఆర్ చిన్న వ్యాపారాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని హెచ్చరిస్తూనే ఈ చర్య విదేశీ కార్డ్ కంపెనీలకు ప్రయోజనం చేకూర్చవచ్చన్న కాంగ్రెస్ విమర్శను కూడా ఆయన పునరుద్ఘాటించారు. నగదును వెంట ఉంచుకునే, లేదా పర్సును భద్రంగా చూసుకునే అవసరం లేకుండా జీవితాన్ని సులభతరం చేయడానికే యూపీఐ పుట్టుకొచ్చింది. యూపీఐ చెల్లింపులకు సంబంధించి కావలసిందల్లా ఒక మొబైల్ ఫోన్, ఒక క్యూఆర్ కోడ్, వేగంగా పనిచేసే ఇంటర్నెట్ కనెక్షన్, విజయవంతమైన లావాదేవీని సూచించే ఫోన్ స్క్రీన్‌పై బ్లూటిక్(గుర్తు). అయితే అక్టోబర్ 15 నుంచి మర్చంట్ డిస్కౌంట్ రేట్ అమల్లోకి వస్తుండటంతో సోషల్ మీడియాలో కొంతమంది దీనిపై మీమ్స్‌తో, సెటైర్లతో స్పందిస్తున్నారు. ఆన్‌లైన్‌లో విస్తృతంగా ప్రచారంలో ఒక ఉన్న ఒక కార్టూన్ ప్రస్తుత పరిస్థితిని చక్కగా తెలియచేస్తుంది. అందులో రెండు పాత్రలు, డిజిటల్ ఇండియాకు సంబంధించిన మిగతా 2లో..

## ఎన్‌హెచ్ఏఐ మాజీ డైరెక్టర్‌పై సీబీఐ కేసు

### ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణపై చర్య




హైదరాబాద్,సెప్టెంబర్-17: నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇం డియా (ఎన్‌హెచ్ఏఐ) వరంగల్ ప్రాజెక్ట్ ఇం ప్లిమెంటేషన్ యూనిట్ (పీఐయూ) మాజీ ప్రాజెక్ట్ డైరెక్టర్ గొల్ల దుర్గాప్రసాద్‌పై సీబీఐ ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసింది. ఆయన భార్య ప్రవలిక పేరును సై తం ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. 2016లో సెం ట్రల్ రోడ్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శా స్త్రవేత్తగా దుర్గాప్రసాద్ చేరారు. 2022 సెప్టెంబర్ 16న డిప్యుటేషన్‌పై ఎన్‌హెచ్ఏఐ ప్రధాన కార్యాలయంలో డీజీఎంగా జాయిన్ అయ్యా రు. అనంతరం ఖమ్మం ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ డైరెక్టర్‌గా, వరంగల్ పీఐయూ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు. 2024 ఆగస్టు 20 నుంచి 2025 ఆగస్టు 19 వరకు దుర్గాప్రసాద్ వరంగల్ ఎన్‌హెచ్ఏఐ పీఐయూ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆయన పనిచేసిన చోటల్లా.. లంచాలు తీసుకుంటున్నారని ఫిర్యాదులు రావడంతో అధికారులు సోదాలు చేపట్టారు. మొత్తం రూ.8.9 కోట్లు విలువ చేసే ఆస్తులను గుర్తించారు. వీటిల్లో ఖర్చులుపోను రూ.1,03,06,339 విలువైన ఆస్తులు ఆదాయానికి మించినవిగా గుర్తించారు.

## 22న లేబర్ ఆఫీస్ ముట్టడి

### ఆర్టీసీలో ఎన్నికల జాప్యంపై ఈయూ ఆగ్రహం




హైదరాబాద్,సెప్టెంబర్-17: ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఈనెల 22న 'చలో లేబర్ ఆఫీస్' ముట్టడికి పిలుపునిచ్చినట్టు ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ బాబు, ఈదురు వెంకన్న వెల్లడించారు. ఈ మేరకు వారు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీలో గుర్తింపు సంఘ ఎన్నికల ప్రక్రియ 5 నెలల ముందు ప్రారంభమైనా నేటికీ కొలిక్కి రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు ఆర్టీసీ విలీనం చేయకుండా.. ఇటు గుర్తింపు సంఘం ఎన్నికలూ నిర్వహించకుండా ప్రభుత్వం తీవ్ర తాత్సారం చేస్తున్నదని మండిపడ్డారు. విలీన ప్రక్రియ ఆలస్యం అవుతుండటంతో ప్రతినెలా వందలాది మంది కార్మికులు రిటైర్ అవుతూ విలీన ఫలాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## బుల్లెట్ ట్రైన్‌కు మేము వ్యతిరేకం కాదు

- భూములు లాక్కోకుండా ప్రాజెక్టు చేపట్టండి
- రేవంత్ భూఆక్రమణల చిట్టా మా వద్ద ఉన్నది
- తిమ్మాపూర్ భూములపై విచారణ జరుపాలి
- నాకు, సునీతకు క్షమాపణ చెప్తాడనుకున్నం
- కానీ, సీఎంలో ఆ సంస్కారం కనిపించలే
- కేసీఆర్ గొప్పతనం రేవంత్‌కు తెలియదు
- అసెంబ్లీలో ఆయనది ఆత్మస్తుతి.. పరనింద
- కాంగ్రెస్‌కు నా సేవలేంటో ప్రజలకు తెలుసు
- సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం




హైదరాబాద్,సెప్టెంబర్-17: 'బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు మేము వ్యతిరేకం కాదు. రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కోకుండానే ఆ ప్రాజెక్టు చేపట్టాలి. బహదూర్‌గూడ భూముల వాస్తవాలపై సీఎం రేవంత్‌కు కనీస అవగాహన లేదు. ఆ ప్రాంత రైతుల పక్షాన నిలబడి రాజీలేని పోరాటం చేస్తాం' అని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పష్టంచేశారు. రంగారెడ్డి జిల్లాలో రేవంత్‌రెడ్డి ఎకడెకడ భూములు పోగు చేసుకున్నారో తమ వద్ద పూర్తి సమాచారం ఉన్నదని స్పష్టంచేశారు. తిమ్మాపూర్ భూదాన్ భూములపై సమగ్ర విచారణ జరిపించాలని మిగతా 2లో..

## '22ఏ'తో కాంగ్రెస్‌కు సంబంధం లేదు..

- అధికారుల స్థాయిలోనే తప్పిదాలు
- వాటిపై విచారణ జరిపిస్తున్నాం
- నెలరోజుల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీ
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్



హైదరాబాద్,సెప్టెంబర్-17: 22ఏ భూముల అంశానికి కాంగ్రెస్‌కు ఎలాంటి సంబంధం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టంచేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆ యన గురువారం ఏఐసీసీ పెద్దలతో భేటీకి ముందు మీడియాతో మాట్లాడారు. 22-ఏ విషయంలో అధికారుల స్థాయిలో తప్పిదాలు జరిగి ఉండొచ్చని, వాటిపైనా విచారణ జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా మీనాక్షీనటరాజన్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరిగిందని చెప్పారు. నామినేటెడ్ పోస్టులను నెల రో జుల్లో భర్తీ చేస్తామని వెల్లడించిన ఆయన.. మంత్రివర్గ విస్తరణ నిర్ణయం సీఎం రేవంత్‌రెడ్డిదేనని తెలిపారు. డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియను కూడా త్వరలో చేపడుతామని మహేశ్‌కుమార్ స్పష్టంచేశారు. పార్టీలో కొండా సురేఖ అంశం ముగిసిన అధ్యాయమని పేర్కొన్నారు.

# డైవర్షన్ డ్రామాకింగ్ రేవంత్‌రెడ్డి..

## సమస్య వచ్చినప్పుడల్లా కేసీఆర్ మంత్రం



హనుమకొండ, సెప్టెంబర్ 17 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి మూడేండ్లు దగ్గరపడుతున్నది. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇ చ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. ము ఖ్యంగా లక్షలాది మంది జీవితాలతో చెలగాటమాడుతూ కోటికి పైగా ఎకరాల భూములను నిషేధిత జాబితా (22ఏ)లో చేర్చింది. తరాల నాటి ఆస్తులు, దశాబ్దాల కిందట కొనుగోలు చేసిన భూములను యజమానులకు కాకుండా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా రూపొందించిన ఈ జాబితాపై రాష్ట్రం అ ట్టుడుకుతున్నది. లక్షల మంది బాధితులు పోరాటాలు చేస్తున్నారు. ప్రభు త్వ విధానం ఏమిటో అ సెంబ్లీ సమావేశాల్లో స్పష్ట త ఇస్తుందని ఆశించారు. రాత్రికి రాత్రే నిషేధం వి ధించడంపై తప్పు ఒప్పుకొని సరిచేస్తుందని, బా ధ్యులపై చర్యలు తీసుకుంటుందని అనుకున్నారు. కానీ ప్రభు త్వం మాత్రం ఎప్పటిలాగే వ్యవహరిస్తున్నది. 22ఏ విషయంలో దోషిగా తేలడంతో, తప్పించుకొనేందుకు దారులు వెతుకుతు న్నది. అందుకే సమస్య నుంచి తాత్కాలికంగా బయటపడేందుకు ప్రజల దృష్టిని మళ్లించే 'డైవర్షన్' విధానాన్నే నమ్ముకున్న ది. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటు న్న అతిపెద్ద సమస్యకు పరిష్కారం చూపకుండా, కేసీఆర్ కుటుంబంపై ముఖ్యమం త్రి అక్కసు వెళ్లగక్కారు. తమ భూముల సంగతేమిటని ప్రశ్నిస్తున్న వారికి జవాబు చెప్పకుండా, కేసీఆర్ కుటుంబం భూములను కొల్లగొట్టిందని అ డ్డగోలుగా ఆరోపణలు చేశారు. కేసీఆర్ కుటుంబ భూముల లెక్కలను ప్ర స్తావించారు. అయితే అవన్నీ ఎన్నికల అఫిడవిట్లలో ప్రకటించిన గణాంకాలే కావడం గమనార్హం. ప్రభుత్వాధినేతగా సమస్యకు ప రిష్కారం చూపకుండా ప్రతిపక్ష నేతపై విమర్శలు చేసి తప్పించుకోవాలని చూస్తున్నారని మండిపడుతున్నారు. పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకొనేందుకు ఇలా పక్కదారి పట్టిస్తున్నారని, అందుకే రేవంత్‌ను 'డైవర్షన్ కింగ్' అంటారని ఎద్దేవా చేస్తున్నారు. వెయ్యిరోజుల పాలనపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో ఎంత వ్యతిరేకత నెలకొన్నదో, బీఆర్ఎస్ నిరసనలకు వచ్చిన స్పందనతో స్పష్టమైంది. ఈ పరిస్థితుల్లో అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులను ఎదుర్కొనడం కష్టమని ప్రభుత్వం భావించినట్టు విశ్లేషకులు చెప్తున్నారు. సభలో బీఆర్ఎస్ లేవనెత్తే అంశాలపై సమాధానం చెప్పే పరిస్థితి లేకపోవడంతో రేవంత్‌రెడ్డి ముందునుంచే డై వర్షన్ విధానాన్ని అమలుచేశారని చెప్తున్నా రు. మొదటిరోజే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను గేటు బయట అడ్డుకోవడం ద్వారా డైవర్షన్ డ్రామా మొదలు పెట్టారు. మహిళా ఎమ్మెల్యేలపై వేధింపులతో మరోస్థాయికి తీసుకెళ్లారని అంటున్నారు. ఇలాంటి చర్యలతో రేవంత్ ప్రజల్లో మరింత చులకన అవుతున్నారని చెప్తున్నారు. ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న ఒక పెద్ద అంశం తెరపైకి వచ్చి సర్కార్‌ను అతలాకుతలం చేస్తున్నప్పుడు, పరిష్కారం చూపాల్సిందిపోయి డైవర్షన్ చేయడం మొ దటినుంచీ జరుగుతున్నది. గతంలో రుణమాఫీ అమలు కాక రాష్ట్రవ్యాప్తంగా రైతులు పోరాటం చే శారు. ప్రభుత్వపరం గా స్పష్టత ఇచ్చి సమస్యను పరిష్కరించాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రతిపక్ష నాయకులపై ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరిట ప్రజల దృష్టిని మళ్లించారు. రైతుబంధు అమలు తీరును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైతులు నిరసనలు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సీజనులోనూ ఇచ్చిందని గుర్తుచేస్తూ, కాం గ్రెస్ ప్రభుత్వం సీజన్లకు సీజన్లు ఎగ్గొడుతున్నదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సమయంలో సీఎం తనదైన శైలిలో కాళేశ్వరం, కరెంటు కొనుగోళ్లపై విచారణ పేరి ట దృష్టిని మరల్చేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్ పార్టీలోని సమస్యల నుంచి తా త్కాలికంగా బయటపడేందుకు కూడా రే వంత్‌రెడ్డి డైవర్షన్ రాజకీయాలనే నమ్ముకుంటున్నారు. అధిష్ఠానం సైతం తీవ్ర అ సంతృప్తితో ఉన్నదట. ఇలా ప్రభుత్వంలో, పార్టీపరంగా తనపై వస్తున్న వ్యతిరేకతను తాత్కాలికంగా పక్కదారి పట్టించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ విధానాన్ని అమలు చేస్తున్నారని చెప్తున్నారు. ఇందుకు తాజా ఉదాహరణ కొండా సురేఖ ఉదంతం. కూతురు చేసిన వ్యాఖ్యలకు తల్లిని బాధ్యురాలిని చేస్తూ, బర్తరఫ్ చేశారని, త ద్వారా ప్రజల దృష్టిని విజయవంతంగా మళ్లించగలిగారని అంటున్నారు.

# మెగా జాబ్ మేళ యువత సద్వినియోగం చేసుకోవాలి

- 250 కంపెనీలు.. అర్హత ఉన్న యువత సద్వినియోగం చేసుకోవాలి
- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కొరికొప్పుల నరేష్ గౌడ్



సూర్యాపేట, సెప్టెంబర్-17: నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈ నెల 19న కోదాడ పట్టణంలోని సీసీ రెడ్డి స్కూల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కొరికొప్పుల నరేష్ గౌడ్ తెలిపారు. జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 నుంచి 250 కంపెనీలు జాబ్‌మేళాకు హాజరై ,అర్హులైన అభ్యర్థులను వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, డిగ్రీ, ఐటీఐతో పాటు ఆయా ఉద్యోగాలకు అవసరమైన విద్యార్హతలు ఉన్న నిరుద్యోగ యువత జాబ్‌మేళాకు నేరుగా హాజరై ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చన్నారు. పెద్ద సంఖ్యలో కంపెనీలు ఒకే వేదికపై అందుబాటులో ఉండటంతో యువతకు ఉద్యోగం పొందే ,మంచి అవకాశం లభించనుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు కొండంత అండగా ఉన్నట్లు, తుంగతుర్తి నియోజకవర్గ పరంగా అర్హత ఉన్న ప్రతి ఒక్క యువత, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆయన కోరారు.

# సూర్యాపేట నుండి గాంధీభవన్ వరకు పాదయాత్ర...

- తెలంగాణ కాంగ్రెస్ సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో
- సాంస్కృతిక సేవ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్





సూర్యాపేట, సెప్టెంబర్-17: సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి గాంధీ భవన్ వరకు ప్రభుత్వ పథకాలు ప్రతి పల్లె పల్లె సాంస్కృతిక సారధి కొరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా కమిటీ త్వరలో పాదయాత్ర చేపట్టబోతున్నాము సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఐ.యన్. టి.యు సి.తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర అనుదీప్ ఈరోజు గాంధీ భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి కాలికి గజగట్టి ఒక పూట తిండి తిని రెండు పూటలు పస్తులు ఉండి రాష్ట్ర సాధన కొరకు అగ్రస్థానంలో ముందు వరుసలో నిలిచిన ఉద్యమ నిరుద్యోగ కళాకారుల బ్రతుకులు తెలంగాణ గడ్డమీద ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కళాకారులకు ఉద్యోగం ఇచ్చి వారి బ్రతుకుల్లో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వబోతున్నాము అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కవులు కళాకారులు ఎవరు కూడా అపోహ చెందకూడదు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్టుగానే తెలంగాణ గడ్డమీద ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం అతి తొందర అర్హులైన ఉద్యమ నిరుద్యోగ కళాకారులను అందరికీ ఉద్యోగాలు ఇచ్చి మన బ్రతుకుల్లో వెలుగు నింపుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సాంస్కృతిక సేన మహిళా విభాగం అధ్యక్షురాలు గుగులోతు మౌనిక,సాంస్కృతిక సేన జిల్లా ప్రధాన కార్యదర్శి తడకమల్ల పరశురామ్, మీసాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

సూర్యాపేట, సెప్టెంబర్-17: తుంగతుర్తి మండల కేంద్రంలోని జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మహా గొప్పదని జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, పులుసు వెంకటనారాయణ, గోపగాని శ్రీను కోల నరేందర్,దుర్గయ్య, నందన్,యాకన్న, వెంకన్న, వంశీ,రాంబాబు, నాగరాజు, వహీద్,శ్రీనివాస్, గణేష్, వెంకటేష్, నాగమల్లు,లతీఫ్,సాయి కృష్ణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ శశిధర్‌కు నెల జైలు



హైదరాబాద్,సెప్టెంబర్-17: మధ్యంతర ఉత్తర్వులు ఉన్నా నిర్మాణాలు కూల్చివేసి కోర్టు ధికరణకు పాల్పడినందున కోస్గి అప్పటి మున్సిపల్ కమిషనర్ సీ శశిధర్‌కు నెల రోజుల సాధారణ జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. అప్పీలు నిమిత్తం శిక్ష అమలును నాలుగు వారాలపాటు నిలిపివేసింది. నారాయణపేట జిల్లా కోస్గిలో ఆర్ మురళీధర్‌కు చెందిన 198 చదరపు గజాల్లో పంచాయతీ అనుమతులతో ఐస్‌క్రీమ్ పార్లర్, ఆన్‌లైన కేంద్రం, స్టోర్ రూమ్ నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రాలను కూల్చివేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని తెలిసి 2019లో హైకోర్టును ఆశ్రయించి స్టే పొందారు. అయినప్పటికీ 2024లో ఆ నిర్మాణాలను కూల్చివేయడంతో అప్పటి కోస్గి మున్సిపల్ కమిషనర్ శశిధర్‌తోపాటు తహసీల్దార్‌పై మురళీధర్ కోర్టు ధికరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ విచారణ చేపట్టి ఇటీవల తీర్పు వెలువరించారు. కోర్టు ఉత్తర్వులుఉన్నప్పుడు కూల్చివేత సరికాదన్నారు. కోర్టు ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. కోర్టు ధికరణకు పాల్పడినందున నెల రోజుల జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# గురుకుల టెండర్లలో 900 కోట్ల కుంభకోణం

(మొదటిపేజీ తరువాయి)



ఇప్పుడు ఆఫ్రికా నుంచి కందిపప్పు తీసుకువస్తున్నారని ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. గతంలోనే మార్‌ఫెడ్ నాకాఫ్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిందని తెలిపారు. శ్రీనివాస్‌రావు అనే వ్యక్తి నాకాఫ్‌ను నడిపిస్తున్నారని, కమీషన్ల కోసమే రేవంత్‌రెడ్డి సర్కార్ ఇదంతా చేస్తున్నదని ఆరోపించారు. గతంలో బెల్ట్, టై, ఐడీ కార్డు రూ.60లకు లభించే వస్తువులకు ఇప్పుడు రూ.240 వరకు చెల్లిస్తున్నారని విమర్శించారు. రూ.15 వేలకే లభించే బంకర్ బెడ్‌కు ప్రభుత్వం రూ.30 వేలు చెల్లిస్తున్నదని ఆరోపించారు.

# యూపీఐ ట్యాక్స్‌పై ప్రజాగ్రహం..

(మొదటిపేజీ తరువాయి)

రెండు విభిన్నమైన సందర్భాల్లు ఉంటాయి. మొదటిది డిజిటల్ ఇండియా, నగదురహితం! అని గర్వంగా ప్రకటిస్తుంది. రెండవది చేతిలో ఫోన్ పట్టుకుని డిజిటల్ ఇండియా! యూపీఐ ఉచితం కాదు! అని బదులిస్తుంది. ఇటీవల ప్రజలను ఇబ్బంది పెట్టిన అంశాలపై వ్యంగ్య వ్యాఖ్యలు చేస్తూ ఓ యూజర్ పెట్టిన పోస్ట్ నవ్వుతోపాటు ఆలోచనను కూడా రేకెత్తించింది. యూపీఐ చార్జీల గురించి మరీ ఎక్కువ ప్రతికూలత వ్యక్తమవుతున్నది. 90% రబ్బరుతో చేసిన పనీర్‌ను కొనడానికి వెళ్తూ 50% ఇథనాల్ కలిగిన ఇంధనంపై 1% సర్‌చార్జ్ చెల్లించడానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను అని ఆ వ్యక్తి వ్యాఖ్యానించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను మరో వ్యక్తి ఇలా అభ్యర్థించారు. మేడమ్. బాధపైన కూడా ట్యాక్స్ విధించండి.. నాకు ఇంత బాధ అవసరం లేదు. దీనిపై మరో వ్యక్తి స్పందిస్తూ, బాధ పెరిగితే ట్యాక్సు కూడా పెరుగుతుంది సోదరా అని చమత్కరించారు. మరో మీమ్‌లో నిర్మలా సీతారామన్ వినియోగదారులకు భరోసా ఇస్తూ చింతించకండి. యూపీఐ కొత్త చార్జీలు వ్యాపారులకు మాత్రమే వినియోగదారులకు కాదు అని చెప్పగా దీనికి మరో నెటిజన్ స్పందిస్తూ ఆంటీ.. వ్యాపారులు ధరలు పెంచి మా దగ్గర నుంచి ఆ చార్జీ వసూలు చేయరని అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. పార్లమెంటరీ ఆర్థిక స్థాయీ సంఘంలో సభ్యులుగా ఉన్నపుడు యూపీఐ చెల్లింపులపై చార్జీలు విధించాలన్న ప్రతిపాదనకు తాము మద్దతు ఇచ్చామన్న ఆరోపణలను కాంగ్రెస్ ఎంపీలు గౌరవ్ గొగోయ్, మనీష్ తివారీ ఖండించారు. ఆర్థిక శాఖ అధికారులు కమిటీ సభ్యులతో సమావేశమైనపుడు యూపీఐ పన్నుకు సంబంధించి ఎటువంటి నిర్దిష్ట ప్రతిపాదననూ కమిటీ ముందు ఉంచలేదని గొగోయ్ చెప్పారు. యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ అవసరం గురించి కమిటీ సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారని ఆయన తెలిపారు. అయితే ఆ సమయంలో ప్రభుత్వ ప్రతినిధులు నిర్దిష్టమైన సమాధానాలు ఇవ్వలేదని ఆయన చెప్పారు. గొగోయ్ వాదనను మనీష్ తివారీ కూడా సమర్థించారు. యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ వసూలు చేసే ప్రణాళికకు కమిటీ మద్దతు ఇచ్చిందన్న ఆరోపణను ఆయన తోసిపుచ్చారు. ఎండీఆర్‌కు సంబంధించిన ఎలాంటి వివరణాత్మక ప్రతిపాదనను కమిటీ ముందు ఉంచలేదని స్పష్టం చేశారు.

# ఆస్తుల లెక్కలు తేల్చుదామా..



(మొదటిపేజీ తరువాయి)

మహమూద్ అలీ, సబితాఇంద్రారెడ్డి, జీ జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. బుధవారం అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక దినోత్సవాన్ని పురసరించుకొని రాష్ట్ర ప్రజలందరికీ కేటీఆర్ జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇంతటి పవిత్రమైన రోజున అసెంబ్లీలో చోటుచేసుకున్న అవాంఛనీయ పరిణామాల గురించి మాట్లాడాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు.

# ఆస్తుల లెక్కలు తేల్చుదామా..

(మొదటిపేజీ తరువాయి)



డి మాండ్ చేస్తూ ఇప్పటికే వారికి లీగల్ నోటీసులు పంపామని, సమాధానం ఇచ్చేందు కు తగినంత సమయం కూడా ఇ చ్చామని వివరించారు. ఆ నేతలు వ్యాఖ్యలను వెనుకకు తీసుకోపోగా, పంపిన ప్రత్యుత్తరంలో కనీసం క్షమాపణ కోరలేదని తెలిపారు. అన్ని ఆధారాలు సమర్పించాం.కాంగ్రెస్ నేతలు చేసిన నిరాధార ఆరోపణలకు సంబంధించిన పూర్తి వీడియో క్లిప్పింగులు, పత్రికా ప్రకటనలు, లీగల్ నోటీసులు, సంబంధిత ఇతర డాక్యుమెంటరీ సాక్ష్యాధారాలన్నింటినీ న్యాయస్థానానికి సమర్పించినట్టు లీగల్ టీమ్ పేర్కొంది. రాజకీయ విమర్శలను ఎదుర్కోలేక వ్యక్తిగత జీవితంపైకి దిగజారి, ధార్మిక విశ్వాసాలను సైతం కించపరిచే విధంగా మాట్లాడే వారికి ఈ న్యాయపోరాటం ద్వారా చట్టపరమైన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు..

- ముగ్గురు విద్యుత్ శాఖ సిబ్బంది మృతి..
- ఇద్దరికి తీవ్ర గాయాలు



హైదరాబాద్,సెప్టెంబర్-17: కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కారు నిజామాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా విద్యుత్ శాఖకు చెందిన ఐదుగురు సిబ్బంది కారులో వరంగల్ వైపు బయలుదేరారు. తాడికల్ గ్రామ శివారుకు చేరుకోగానే రహదారి పక్కన ఆగి ఉన్న లారీని కారు వేగంగా వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. ప్రమాద తీవ్రతకు ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.మృతులను నిజామాబాద్ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న శేఖర్, విశ్వేశ్వరరావు, పర్షిగా పోలీసులు గుర్తించారు. తీవ్రంగా గాయపడిన ప్రవీణ్, మురళిని కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న హుజూరాబాద్ ఏసీపీ మాధవి, సీఐ శ్రీనివాస్, ఎస్సై శేఖర్‌రెడ్డి ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడంతో పాటు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నిజామాబాద్‌లో విషాదం..

## ప్రమాదవశాత్తు తుపాకి పేలి ఆర్ఐ మృతి



హైదరాబాద్,సెప్టెంబర్-17: నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో శుక్రవారం ఉదయం జరిగిన ప్రమాదంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) హెచ్. సతీష్ దుర్మరణం చెందారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆర్ఐ సతీష్ ఎన్.ఎస్.ఓ (చీనూ) డ్యూటీ ముగించుకుని శుక్రవారం ఉదయం హెడ్ క్వార్టర్స్‌కు తిరిగి వచ్చారు. ఆ తర్వాత ఆయుధాన్ని శుభ్రం (క్లీన్) చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు తుపాకి పేలడంతో (మిస్ ఫైర్ కావడంతో) ఆయన తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు.సమాచారం అందుకున్న వెంటనే నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఆర్ఐ సతీష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపడుతున్నారు.

# బుల్లెట్ ట్రైన్‌కు మేము వ్యతిరేకం కాదు

(మొదటిపేజీ తరువాయి)

ఆమె ప్రభుత్వానికి సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ సీఎం వైఖరిపై మండిపడ్డారు. తాను ఎన్నికల్లో పోటీచేసిన 2000 సంవత్సరం నుంచి ఇప్పటివరకు తన ఎన్నికల అఫిడవిట్లను పరిశీలిస్తే తన ఆస్తులు పెరిగాయో, తగ్గాయో అర్థమవుతుందని తేల్చి చెప్పారు.

# ప్రజాపాలనతో ప్రగతి బాటలో రాజన్న సిరిసిల్ల



**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం జిల్లాలో సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.390 కోట్లు మంజూరయ్యాయని, ఆలయ విస్తరణ, నిత్యాన్నదాన సత్రం, రోడ్డు విస్తరణ తదితర పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.మహిళా సంఘాలకు రూ.187 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, చేయూత పింఛన్ల కింద 1.13 లక్షల మందికి నెలకు రూ.24.40 కోట్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు . సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళా శక్తి చీరల తయారీ ఆర్డర్ ద్వారా 6 వేల మంది కార్మికులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు.రైతు భరోసా కింద 1,27,884 మంది రైతులకు రూ.149.32 కోట్లు జమ చేశామని, 46,492 మంది రైతులకు రూ.370.75 కోట్ల రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో 7,088 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 3,797 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు.

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు . ఆరోగ్యశ్రీ కింద 4,692 మందికి రూ.14 కోట్ల విలువైన వైద్య సేవలు అందించామని, విద్యారంగంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.యువతకు సాంకేతిక నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల కోసం రుద్రంగిలో రూ.45.15 కోట్లతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నమని,ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితె, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్వో జయశ్రీ, ఆర్డీవోలు, డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

# మూలమలుపుల్లో చెట్ల పొదల ముప్పు



**-రోడ్డు వెంట పెరిగిన పొదలతో వాహనదారులకు ఇబ్బందులు**

బలగం టీవీ, గంభీరావుపేట:

మల్లారెడ్డిపేట నుంచి గంభీరావుపేటకు వెళ్లే రహదారి వెంట చెట్ల పొదలు విపరీతంగా పెరగడంతో మూలమలుపుల వద్ద వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గంభీరావుపేట–లింగన్నపేట మధ్య ఉన్న తాత్కాలిక రహదారి వరదలకు దెబ్బతినడంతో మండల కేంద్రానికి రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఈ మార్గాన్నే వినియోగిస్తున్నారు. దీంతో నిత్యం వందలాది వాహనాలు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తున్నాయి.రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు, పొదల కారణంగా మూలమలుపుల్లో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాల ముప్పు నెలకొంది. రాత్రివేళల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోంది. వాహనదారులు అప్రమత్తంగా నడపాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి వెంట పెరిగిన చెట్ల కొమ్మలు, పొదలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

# 8 వేల ఎకరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**-సీఎం ఆరోపణలు అవాస్తవం.. న్యాయపోరాటం చేస్తాం: కొండూరు రవీందర్‌రావు**

**-ఆరోపణలు నిరూపిస్తే అంబేద్కర్ ఎదుట ముక్కు నేలకు రాస్తా: తోట ఆగయ్య**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:




సిరిసిల్లలో 8 వేల ఎకరాల భూములను బీఆర్ఎస్ నేతలకు కట్టబెట్టారంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని న్యాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య లు అన్నారు.గురువారం సిరిసిల్ల పట్టణంలో ని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండూరు రవీందర్‌రావు మాట్లాడుతూ.. అసెంబ్లీలో తమపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు . తమ కుటుంబానికి స్వాతంత్ర్యానికి ముందే భూములు ఉన్నాయని, రాజకీయ జీవితంలో ఎన్నో ప్రభుత్వాలతో కలిసి పనిచేశాననిఅన్నారు . బీఆర్ఎస్‌లో చేరింది తెలంగాణ అభివృద్ధి, ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతోనేనని, బీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు, వచ్చిన తర్వాత తన పాస్‌బుక్‌లో ఒక్క గుంట భూమి కూడా పెరగలేదని అన్నారు. తనపై చేసిన ఆరోపణలకు సంబంధించి అవసరమైతే పరువు నష్టం దావా వేసి న్యాయపోరాటం చేస్తానని అన్నారు .

సిరిసిల్లలో 8 వేల ఎకరాల భూములను ఎవరికి, ఎంత మేరకు కేటాయించారో, సంబంధిత అధికారులు ఎవరో, లబ్ధిదారులు ఎవరో పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ.. 8 వేల ఎకరాల భూములను బీఆర్ఎస్ నేతలకు కట్టబెట్టారన్న ఆరోపణలను నిరూపించాలని సవాల్ చేశారు. సిరిసిల్లకు వస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి ముందుగా ఈ ఆరోపణలకు ఆధారాలు వెల్లడించాలని కోరారు. అప్పటి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసైన్మెంట్ కమిటీ ద్వారా పేదలు, భూమిలేని వారికి భూములు కేటాయించారని, వాటన్నింటినీ కలిపినా 1,500 ఎకరాలు దాటవని అన్నారు . అలాంటప్పుడు 8 వేల ఎకరాల భూమి ఎక్కడి నుంచి వచ్చిందో ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు.తనకు 26 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం పునరావాసం కింద ఎల్లారెడ్డిపేటలో 3.5 ఎకరాల భూమి కేటాయించిందని తెలిపారు. ఇటీవల ఆ భూమిపై ఫిర్యాదులు చేయించి, అధికారుల ద్వారా భూమిని వెనక్కి తీసుకున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి పోరాడతాననిఅన్నారు .8 వేల ఎకరాల ఆరోపణలపై ప్రభుత్వం పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అకునూరి శంకరయ్య, కుంభాల మల్లారెడ్డి, బొల్లి రామ్మోహన్, గుండ్లపల్లి పూర్ణచందర్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# కబ్జాకు గురైన 8 వేల ఎకరాలను స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలి..

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయినగోపి**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

సిరిసిల్ల నియోజకవర్గంలో కబ్జాకు గురైన 8 వేల ఎకరాల అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. సిరిసిల్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రెడ్డవేని గోపి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మెల్యే, ఆయన అనుచరులు దళితులు, బలహీన వర్గాలకు చెందిన సుమారు 8 వేల ఎకరాల అసైన్డ్ భూములను కబ్జా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో వెల్లడించారని అన్నారు.

ముఖ్యమంత్రి స్వయంగా ఈ అంశాన్ని ప్రస్తావించినప్పటికీ ఆక్రమణలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.అధికారులు ఇప్పటికే 2,400 ఎకరాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు చెబుతున్నారని, ఆ భూములకు సంబంధించిన పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. భూముల ఆక్రమణకు పాల్పడిన వారిపై ఎన్ని కేసులు నమోదు చేశారు.. ఎంతమందిపై చర్యలు తీసుకున్నారో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు.

అసైన్డ్ కమిటీ చైర్మన్‌గా స్థానిక ఎమ్మెల్యే ఉన్న నేపథ్యంలో ఆయనకు తెలియకుండా భూ పంపిణీలు ఎలా జరిగాయో, ఇందులో అధికారుల పాత్ర ఎంత ఉందో తేల్చాలని అన్నారు. కబ్జాకు గురైన భూములను పూర్తిగా రికవరీ చేసి అర్హులైన నిరుపేదలకు అందించాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి సహకరిస్తా..



**-ప్రభుత్వ ఆది శ్రీనివాస్**

బలగం టీవీ, వేములవాడ:

విశ్వకర్మ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలో విశ్వబ్రాహ్మణులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. విశ్వకర్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రాచీన కాలంలోనే విశ్వకర్మ తన అపూర్వ నిర్మాణ నైపుణ్యంతో నగరాలు, భవనాలు నిర్మించిన మహానుభావుడిగా ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని కాలంలోనే అద్భుతమైన నిర్మాణాలను రూపొందించడం ఆయన ప్రతిభకు నిదర్శనమన్నారు.విశ్వబ్రాహ్మణులు తరతరాలుగా ఇళ్ల నిర్మాణం, చెక్క పనులు, లోహ పనులు, స్వర్ణకార వృత్తి తదితర సంప్రదాయ కులవృత్తుల్లో తమ నైపుణ్యాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆధునిక సాంకేతికత అభివృద్ధి చెందినప్పటికీ సంప్రదాయ వృత్తుల్లో వారి నైపుణ్యానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.

విశ్వకర్మ జయంతి సందర్భంగా హోమాలు, అన్నదానాలు నిర్వహిస్తూ విశ్వకర్మ స్ఫూర్తిని కొనసాగించడం అభినందనీయమన్నారు. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న విశ్వబ్రాహ్మణుల కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వారి అభ్యున్నతి, అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.



# మోదీ 76వ పుట్టినరోజు.. 76 మందితో రక్తదానం

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపితో పాటు నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముందు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని 76 మందితో రక్తదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. దేశ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రధాని మోదీ మరింత ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మోదీ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు.

ప్రధాని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ దేశవ్యాప్తంగా ఆశీర్వాద దీపాలు వెలిగించాలన్న పిలుపులో భాగంగా జిల్లాలో గురువారం సాయంత్రం ఆశీర్వాద దీపాలను వెలిగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రకుంటలో వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు ఎం. రాజు

బలగం, టీవీ ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను గురువారం స్థానిక ఎస్సై ఉపేంద్ర చారి , మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యం .రాజు పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా అవసరమైన ఏర్పాట్లపై వారు అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిమజ్జనం కోసం క్రేన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నిమజ్జన మార్గంలో వీధి దీపాల ఏర్పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచేలా పారిశుద్ధ్య చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు యువజన సంఘాలు, భక్తులు సహకరించాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎ ఎస్ ఐ ఇల్లంతకుంట గ్రామ (VPO) రాజయ్య , వార్డు సభ్యులు యువజన సంఘాల అధ్యక్షులు రేగుల కార్తీక్, అంతటి శ్రీకాంత్, కూనబోయిన రఘు, ప్యాక్స్ డైరెక్టర్ ఒగ్గు రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు దాసరి శివ, నాయకులు కొట్టే వెంకన్న, విద్యుత్ సిబ్బంది తిరుపతి, సంజీవ్ రెడ్డి,యువజన సంఘాల నాయకులు కునబోయిన సుధాకర్, ఒగ్గు మధు, నమ్ము, యాస నిఖిల్, గోల్కొండ నాగరాజు, నార్ల సాయి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.





# అద్దెదారుడి మృతదేహానికి ఇంట్లోనే చోటు..

**- మానవత్వం చాటుకున్న ఇంటి యజమాని కనికరపు రాజయ్య**

బలగం టీవీ, వేములవాడ:

అద్దెకు ఉంటున్న వ్యక్తి మృతి చెందడంతో ఇంటి యజమాని మానవత్వంతో స్పందించి, మృతదేహాన్ని తన ఇంట్లోనే ఉంచుకునేందుకు అవకాశం కల్పించడంతో పాటు అంత్యక్రియల నిర్వహణకు సహకరించిన ఘటన వేములవాడ పట్టణంలో చోటుచేసుకుంది.

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన బత్తుల రామస్వామి కొంతకాలంగా వేములవాడ పట్టణంలోని సుబ్రహ్మణ్యం నగర్, విశాల షాపింగ్ మాల్ ఏరియాలో బీజేపీ సీనియర్ నాయకుడు కనికరపు రాజయ్య ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. బుధవారం మధ్యాహ్నం రామస్వామి గుండెపోటుతో మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.ఈ సమయంలో ఇంటి యజమాని కనికరపు రాజయ్య మానవత్వంతో స్పందించారు. మృతదేహాన్ని తన ఇంట్లోనే ఉంచుకునేందుకు అవకాశం కల్పించడంతో పాటు, కుటుంబ సభ్యులకు అండగా నిలిచి అంత్యక్రియల ఏర్పాట్లలో సహకరించారు.

ప్రస్తుత కాలంలో అద్దెదారులు మృతి చెందిన సందర్భాల్లో మృతదేహాన్ని ఇంట్లో ఉంచేందుకు కొందరు ఇంటి యజమానులు వెనుకంజ వేస్తున్న పరిస్థితుల్లో, రాజయ్య చూపిన మానవత్వం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న కనికరపు రాజయ్యను స్థానికులు అభినందించారు.

# మిత్రుడి కుటుంబానికి క్లాస్‌మేట్స్ అండ..

**-కుటుంబానికి రూ.36 వేల ఆర్థిక సాయం**

బలగం టీవీ, గంభీరావుపేట :

గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో ఈ నెల 1న అకాల మరణం చెందిన గెరిగంటి రాజు కుటుంబాన్ని క్లాస్‌మేట్స్ గురువారం పరామర్శించారు. తమతో కలిసి చదువుకున్న మిత్రుడు మృతి చెందడంతో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రాజు కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న క్లాస్‌మేట్స్ తమ వంతు సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. అందరూ తలకొంత చొప్పున నగదును సమకూర్చుకుని రూ.36 వేల ఆర్థిక సహాయాన్ని సేకరించారు. ఆ మొత్తాన్ని రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.





# భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాలు నిర్వహించాలి

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

బలగం టీవీ,వేములవాడ

భక్తి శ్రద్ధలతో వేములవాడ పట్టణంలో ఈ నెల 23వ తేదీన వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువు వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్, పోలీస్, రెవెన్యూ ఇతర శాఖల ఆద్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను గురువారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. వేములవాడ లో మొత్తం 311 గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు . వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని,ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని కోరారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వినాయక నిమజ్జనానికి కావలసిన, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య సేవలు, అగ్ని మాపక శాఖ అధికారులు సేవలు అందించాలని, పారిశుధ్య పనులు చేయించాలని, క్రేన్లు అందుబాటులో పెట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ తరహాలో గుడి చెరువు బండ్ పార్క్ ను దాదాపు రూ. 12 కోట్లతో అద్భుతంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారని, ఇటీవల మంత్రులు ప్రారంభించారని అన్నారు.

వేములవాడ పట్టణ వాసులతో పాటు భక్తులు, పిల్లలు తరలివస్తున్నారని తెలిపారు. నిమజ్జనం వేడుకలు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ జయంత్, మున్సిపల్ కమిషనర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు..

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం పోలీస్ సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ నిరంతరం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీఐలు, ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న కిషన్‌దాస్‌పేట్

## ఎల్లారెడ్డిపేట్ సబ్‌సెంటర్ భవనాలను పరిశీలించిన డీఎంహెచ్ఓ డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్

బలగం టీవీ, ఎల్లారెడ్డి పేట

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కిషన్‌దాస్‌పేట్ గ్రామం, ఎల్లారెడ్డిపేట్ సబ్‌సెంటర్ల నూతన భవనాల ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ ఆయా సబ్‌సెంటర్లను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా సబ్‌సెంటర్ భవనాల నిర్మాణ పనులు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు, మందులు, వైద్య పరికరాల లభ్యతను డీఎంహెచ్ఓ పరిశీలించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

సబ్‌సెంటర్ల ద్వారా గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు మరింత చేరువగా అందేలా సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య సేవలు, టీకాలు, రక్తహీనత పరీక్షలు, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, సీజనల్ వ్యాధుల నివారణ తదితర సేవలను సమర్థవంతంగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వేణుగోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎలగందుల నర్సింహులు మెడికల్ ఆఫీసర్ డా. సారియా అంజుమ్, ఏఈ శ్రీనివాస్ , కాంట్రాక్టర్ రాధారపు శంకర్, డీడీఎం-ఎన్‌హెచ్ఎం కార్తీక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అనంతారం సరస్వతి భక్త బృందానికి ఘన సన్మానం

బలగం, టీవీ ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామ సరస్వతి భక్త కళ బృందానికి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్తలు రావికంటి వారి కుమారులు కరీంనగర్ లో సాయినగర్ గణేష్ మండపం వద్ద ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన సరస్వతి కళ బృందం పలు గ్రామాల్లో, ప్రముఖ దేవాలయాల్లో అద్భుత కళ ప్రదర్శన చేస్తూ పలువురి మన్ననలు పొందడం చాలా సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో మరింత గుర్తింపు తేవాలని తమ వంతుగా గ్రామ కళ బృందానికి చిరు సత్కారం చేసి బహుమతులు అందజేయడం సంతోషం గా ఉందని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో రావికంటి రాజేశ్వరి, రాంమోహన్, నాగరాజు, సునీల్, సరస్వతి కళ బృందం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రెండు కిడ్నీలు చెడిపోయిన నిరుపేద మహిళకు ఆర్థిక సాయం..

బలగం టీవీ, సిరిసిల్ల:



తారకరామా నగర్‌కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నాగుల కావ్య గారు ఇటీవల రెండు కిడ్నీలు చెడిపోవడంతో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య ఖర్చులు భరించే స్థోమత లేక ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ గారు మానవతా దృక్పథంతో స్పందించి, తన వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా దార్ల సందీప్ గారు మాట్లాడుతూ, నాగుల కావ్య కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని దాతలు, సేవా సంస్థలు ముందుకు వచ్చి తమకు తోచిన సహాయం అందించాలని కోరారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నాగుల కావ్య కుటుంబానికి దాతలు, సేవా భావం కలిగిన వ్యక్తులు అండగా నిలిచి వైద్య ఖర్చులకు సహాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# బ్లాక్‌స్పాట్లపై ప్రత్యేక దృష్టి.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు..

## -కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:



రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా రోడ్డు భద్రతా కమిటీ చైర్‌పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. గత నెలలో జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, మరణాలపై సమీక్షించారు.

నెల రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కింద 1,072 కేసులు, ఎంవీ యాక్ట్ కింద 20,449 కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. 30 రోడ్డు ప్రమాదాలు జరగగా ఏడుగురు మృతి చెందగా, 23 మంది గాయపడ్డారని వివరించారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించిన సిరిసిల్ల పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ పోసు శ్రీనివాస్‌ను 'రహవీర్' పథకం కింద రూ.25 వేల ఆర్థిక సాయానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. పాత బస్టాండ్ ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో గాయపడిన మహిళతోపాటు మరో ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని శ్రీనివాస్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను ఆర్అండ్‌బీ, రవాణా, పోలీసు శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన చోట సైన్‌బోర్డులు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్ బస్సులు, ఆటోల్లో విద్యార్థులను నిబంధనల మేరకు తరలించాలని సూచించారు.ఆర్టీసీ డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించాలని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్లపైకి వచ్చే చెట్ల కొమ్మలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.సమావేశంలో ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లా నాయక్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, పీఆర్ ఈఈ సుదర్శన్‌రెడ్డి, రోడ్డు భద్రత కమిటీ సభ్యుడు శ్రీనాథ్, ఎస్పీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, జాతీయ రహదారి అధికారులు, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

**చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేయాలి**

జిల్లాలో స్వచ్ఛత పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్‌పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత హీ సేవ–2026 పోస్టర్లను ఆవిష్కరించారు.ఇందిరమ్మ ఇళ్లలో లక్ష్యం మేరకు మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని, దేవాలయాలు, బస్టాండ్లు, మార్కెట్లు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద కమ్యూనిటీ మరుగుదొడ్లు నిర్మించాలని సూచించారు. మురుగునీటి నిర్వహణకు సోక్‌పిట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వేములవాడ, సిరిసిల్ల డివిజన్లలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కేంద్రాల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేయాలని సూచించారు.సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించే స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని తహసీల్దార్‌పై అసంతృప్తి

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు..... ఆలస్యంగా జాతీయ జెండా ఎగురవేత

## వెళ్లిపోయిన పలువురు ప్రజా ప్రతినిధులు

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట




రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అధికారిక వేడుకల్లో సమయపాలన అంశం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ కార్యక్రమాలకు నిర్ణయించిన సమయాన్ని పాటించాల్సిన తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఆలస్యంగా జరగడంతో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.

సాధారణంగా ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు నిర్ణయించిన సమయానికి 10:00 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, ఉదయం 10:25 గంటలకు జాతీయ జెండాను తహసిల్దార్ దివ్య జ్యోతి ఎగురవేయడం జరిగింది. దీంతో కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రముఖులు తహసీల్దార్ కార్యాలయంలో 40 నిమిషాల పాటు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

తహసీల్దార్ దివ్య జ్యోతి కోసం నిరీక్షించిన ప్రజా ప్రతినిధులు

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సమయానికి చేరుకున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు తహసీల్దార్ దివ్య జ్యోతి కోసం కార్యాలయంలో నిరీక్షించినట్లు తెలుస్తోంది. అధికారిక కార్యక్రమానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమయానికి హాజరైనప్పటికీ కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభం కావడంపై పలువురు అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.

**అసంతృప్తితో వెళ్లిపోయిన సెస్ డైరెక్టర్, ఫ్యాక్స్ చైర్మన్**

కార్యక్రమానికి తహసిల్దార్ దివ్య జ్యోతి ఆలస్యంగా రావడంతో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారిక కార్యక్రమాలకు హాజరయ్యే వారు సమయాన్ని కేటాయించి వస్తుంటారని, ఇలాంటి కార్యక్రమాల్లో సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొన్నట్లు సమాచారం.

ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించే జాతీయ పర్వదినాలు, అధికారిక కార్యక్రమాలు ప్రజలకు, అధికారులకు ఆదర్శంగా ఉండాల్సిన సందర్భంలోనే ఆలస్యం చోటుచేసుకోవడం చర్చకు దారితీసింది.

**అధికారిక కార్యక్రమాల్లో సమయపాలనపై ప్రశ్నలు**

ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో సమయపాలన ఎంతో కీలకమని, ముఖ్యంగా జాతీయ జెండా ఆవిష్కరణ వంటి కార్యక్రమాలు ముందుగా నిర్ణయించిన సమయానికి నిర్వహించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

అయితే తహసీల్దార్ ఆలస్యానికి కారణం ఏమిటన్నది అధికారికంగా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, భవిష్యత్తులో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు నిర్ణీత సమయానికి నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలకు సమయపాలన తప్పనిసరి — అధికారుల ఆలస్యంపై ప్రజా ప్రతినిధుల అసంతృప్తి అనే అంశం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు, వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుడిది రాజేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఏర్పుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్, మైనార్టీ సెల్ సాహెబ్ వివిధ పార్టీల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి..

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:



గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో వైభవంగా నిర్వహించుకోవాలని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి సూచించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సిరిసిల్ల సబ్-డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు,పీస్ కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులతో సిరిసిల్ల పట్టణంలోని లహరి బ్రాంకెట్ హాల్‌లో సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి, ఆర్డీవో శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ.. పోలీసుల సూచనలు, సలహాలను పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు.ఉత్సవ నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.సిరిసిల్ల మానేరు తీరంలో ఏర్పాటు చేయనున్న నిమజ్జన ప్రదేశంతో పాటుగా మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన నిమార్జనం ప్రదేశాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆయా శాఖల సమనవ్యయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

నిమజ్జనం రోజున మండపాల నుంచి నేరుగా నిర్దేశించిన నిమజ్జన ప్రదేశానికి వెళ్లి, నిర్దేశించిన సమయానికి నిమార్జనం చేయాలన్నారు.గణేష్ మండపాల వద్ద, నిమార్జనం సమయంలో డి. జే లకు అనుమతి లేదని స్పష్టం చేశారు.అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఉత్సవాలను ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని సిరిసిల్ల ఆర్డీవో శ్రీధర్ బాబు తెలిపారు

వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అవసరమైన క్రేన్లు, జేసీబీలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయం వంటి అన్ని ఏర్పాట్లు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తెలిపారు.

వినాయక మండపాలు, అలాగే నిమజ్జనం రోజున విగ్రహాలు తరలించే మార్గాల్లో విద్యుత్ తీగలను అవసరమైన మేరకు ఎత్తు పెంచి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మండపాల వద్ద తాత్కాలిక విద్యుత్ తీగలు కాకుండా నాణ్యమైన తీగలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ కి సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిమజ్జన ప్రదేశాల్లో 24 గంటలూ అంబులెన్సులు, అవసరమైన మందులు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచడంతో పాటు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వైద్య అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో సి.ఐ లు శ్రీనివాస్,నాగేశ్వరరావు, వెంకటేష్, ఫైర్ , వైద్య , విద్యుత్ శాఖ అధికారులు, ఎస్.ఐ లు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

బలగం టీవీ, ఎల్లారెడ్డి పేట



ఎల్లారెడ్డిపేట పట్టణంలోని ఓం గాయత్రి స్వర్ణకార సంఘ భవనంలో విశ్వకర్మ భగవానుడి జయంతి వేడుకలను స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు గాద అశోక్ చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడిని స్మరించుకుంటూ సభ్యులు భక్తిశ్రద్ధలతో జయంతి వేడుకలు నిర్వహించారు. స్వర్ణకార సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పాలోజి సతీష్, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజి ప్రవీణ్, కోశాధికారి పాలోజి సంతోష్, గౌరవ సభ్యులు గాద రమేష్, గాద ధర్మచారి, శ్రీరామోజి సత్యనారాయణ, చిన్నోజు పురుషోత్తం, మరిపెల్లి వేణు, గాద కిషన్, గాద సంతోష్, శ్రీరామోజి శేఖర్, శ్రీరామోజి శ్రీనివాస్, ఎర్రవెల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ మండపాల నిర్వాహకులతో సర్పంచ్ సమావేశం..

## - వినాయకుల నిమర్జనానికి క్రేన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్.

## - ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి యువజన సంఘాలతో చర్చ..

బలగం టీవీ, ఎల్లారెడ్డి పేట:

ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామంలోని అన్ని యువజన సంఘాల యువకులతో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గురువారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలగందుల నరసింహులు మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేసుకోవాలని యువజన సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు. అలాగే పోలీసు వారి విధులకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా ఈనెల 23వ తేదీన, అన్ని విగ్రహాలు రెండు స్పీకర్ బాక్స్ లతోనే నిమర్జనానికి ఏర్పాట్లు చేసుకోవాలని, అలాగే గ్రామంలోని విద్యుత్ వైర్ల పట్ల పలు జాగ్రత్తలు వహిస్తూ, పెద్ద వినాయకుల నిర్వాహకులు కొద్దిగా ఓపిగ్గా చిన్నచిన్న విగ్రహాలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ఒకరికొకరు సమయ మనం పాటిస్తూ నిమర్జనం వేడుకలను జరుపుకోవాలని సూచించారు. అలాగే యువజన సంఘాల పిలుపుమేరకు అతి త్వరలోనే చత్రపతి శివాజీ విగ్రహా నిర్మాణానికి కృషి చేస్తానని యువజన సంఘాల సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది.

# చంద్రగిరిలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం..

బలగం టీవీ, వేములవాడ:

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాత్కాలిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ముత్త సంజన మహేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది పాల్గొని ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పూసాల సంతోష్, ఎడెల్లి లక్ష్మి, ఎడెల్లి సుదర్శన్, పంచాయతీ సెక్రటరీ నిట్టు నరేష్, మాజీ సర్పంచ్ గర్రెపల్లి వెంకటి గౌడ్, ఎడెల్లి మల్లయ్య, దుద్దెటి సంజీవ్, తాటకార్ల ఇస్తారి, పోతార్ల అరుణ్, ANM శంకరవ్వ, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మంద పద్మ, మంద అనిల్ కుమార్, పోతార్ల వంశీ తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆఖరి టీ20లో భారత్ ఘనవిజయం!

## 127 పరుగుల తేడాతో అఫ్గానిస్థాన్ చిత్తు సిరీస్ క్లీన్

### 30 బంతుల్లోనే అభిషేక్ శర్మ విధ్వంసకర శతకం

**బలగం టీవీ, హైదరాబాద్**

అఫ్గానిస్థాన్‌తో జరిగిన మూడు టీ20ల సిరీస్‌ను భారత జట్టు 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. గురువారం ఢిల్లీ వేదికగా జరిగిన ఆఖరి మ్యాచ్‌లో సర్వాంగీణ ప్రతిభ కనబరిచిన టీమిండియా 127 పరుగుల భారీ తేడాతో అఫ్గాన్‌ను ఓడించింది. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ సిక్సర్ల సునామీ సృష్టిస్తే, బౌలింగ్‌లో నితీష్ కుమార్ రెడ్డి, రవి బిష్ణోయ్ ప్రత్యర్థిని దెబ్బతీశారు.

**అభిషేక్ శర్మ రికార్డు సెంచరీ: భారత్ 221/7**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్ అభిషేక్ శర్మ (34 బంతుల్లో 108; 9 ఫోర్లు, 11 సిక్సర్లు) విధ్వంసకర శతకంతో భారీ స్కోరు అందించాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత వేగంగా కేవలం 30 బంతుల్లోనే శతకం పూర్తి చేసుకుని రికార్డు సృష్టించాడు.






తొలి వికెట్‌కు 142 రన్స్: సంజూ శాంసన్ (35 బంతుల్లో 50) హాఫ్ సెంచరీతో రాణించడంతో తొలి వికెట్‌కు 9.5 ఓవర్లలోనే 142 పరుగుల భాగస్వామ్యం నమోదైంది.

మిడిలార్డర్ తడబాటు: అభిషేక్ నిష్క్రమణ తర్వాత తిలక్ వర్మ (2), శివమ్ దూబే (14), ఇషాన్ కిషన్ (10) నిరాశపరచగా, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (29) వేగంగా ఆడలేకపోయాడు. దీంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 221 పరుగులు చేసింది.

**94 పరుగులకే అఫ్గాన్ ఆలౌట్**

222 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన అఫ్గానిస్థాన్.. భారత బౌలర్ల ధాటికి 14.1 ఓవర్లలో 94 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ (25) మినహా మిగతా బ్యాటర్లెవరూ భారత బౌలింగ్‌ను తట్టుకోలేకపోయారు.

రాణించిన భారత బౌలర్లు: నితీష్ కుమార్ రెడ్డి (3/25), రవి బిష్ణోయ్ (3/26) మూడేసి వికెట్లతో అఫ్గాన్ పతనాన్ని శాసించగా.. జస్ప్రీత్ బుమ్రా, యశ్ ఠాకూర్ చెరో వికెట్ పడగొట్టారు.

**ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్: ఊచకోత కోసే శతకంతో చెలరేగిన అభిషేక్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.**





# థాయిలాండ్‌పై పాకిస్థాన్ విజయం.. సెమీస్‌కు అర్హత!

**బలగం టీవీ, హైదరాబాద్**

ఆసియా గేమ్స్ 2026 మహిళల క్రికెట్ పోటీలలో పాకిస్థాన్ మహిళల జట్టు శుభారంభం చేసింది. థాయిలాండ్‌తో గురువారం ఉత్కంఠభరితంగా సాగిన తొలి క్వార్టర్ ఫైనల్లో పాకిస్థాన్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. వర్షం అంతరాయం కలిగించడంతో అంపైర్లు ఈ మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించారు.

థాయిలాండ్ 91/4.. పాకిస్థాన్ ఛేజింగ్ 92/7

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన థాయిలాండ్ జట్టు నిర్ణీత 11 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 91 పరుగులు చేసింది. థాయిలాండ్ బ్యాటర్ నన్నపట్ (38 బంతుల్లో 49) రాణించింది. పాక్ బౌలర్లలో ఫాతిమా సనా 2 వికెట్లు పడగొట్టింది.

అనంతరం 92 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ 10.4 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జుల్ఫికర్ (25), ఫాతిమా సనా (21) కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును విజేతగా నిలిపారు. కాగా, సెప్టెంబర్ 20న జరగనున్న సెమీఫైనల్లో పాకిస్థాన్ తలపడనుంది.



## నక్కతోక తొక్కిన బంగ్లాదేశ్!

గురువారమే చైనాతో జరగాల్సిన మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. రూల్స్ ప్రకారం ప్రత్యర్థి చైనా కంటే మెరుగైన ఐసీసీ ర్యాంకింగ్స్ ఉన్నందున బంగ్లాదేశ్‌ను విజేతగా ప్రకటించి నేరుగా సెమీఫైనల్‌కు పంపారు.

ముందస్తుగా క్రికెట్ మ్యాచ్‌లు: మైదానాల కొరత కారణంగా ఆసియా గేమ్స్ ప్రధాన షెడ్యూల్ (సెప్టెంబర్ 19 - అక్టోబర్ 4) కంటే ముందే, అంటే సెప్టెంబర్ 17 నుంచే మహిళల క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయి.

తరువాతి క్వార్టర్స్: మూడో క్వార్టర్ ఫైనల్లో శ్రీలంక - మలేషియా, నాలుగో క్వార్టర్ ఫైనల్లో భారత్ - జపాన్ జట్లు తలపడనున్నాయి.

# సిరిసిల్ల డిపో మేనేజర్‌గా జి. భరత్ కుమార్ బాధ్యతల స్వీకరణ..



**బలగం టీవీ, సిరిసిల్ల:**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) సిరిసిల్ల డిపో నూతన మేనేజర్‌గా జి. భరత్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం సిరిసిల్ల డిపో మేనేజర్‌గా విధులు నిర్వహించిన ఏ. ప్రకాశరావు మహేశ్వరం డిపోకు బదిలీ కాగా, ఆయన స్థానంలో బస్ భవన్ (హెడ్ ఆఫీస్) నుంచి భరత్ కుమార్ బదిలీపై సిరిసిల్లకు వచ్చారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం డిపో అధికారులు, సిబ్బంది భరత్ కుమార్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా డిపో మేనేజర్ జి. భరత్ కుమార్ మాట్లాడుతూ, ప్రయాణికులకు మెరుగైన ప్రజా రవాణా సేవలు అందించడమే తన ప్రథమ కర్తవ్యమని తెలిపారు. బస్సుల నిర్వహణ, సమయపాలన, ప్రయాణికుల సౌకర్యాలతో పాటు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని, ప్రయాణికుల నుంచి వచ్చే సలహాలు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని సేవల నాణ్యతను మరింత మెరుగుపరుస్తామని భరత్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జి. ప్రకాష్ రెడ్డి, ఏడీసీలు లకావత్ రాంరెడ్డి, పద్మ, మోహన్, సూపరింటెండెంట్ నరహరి, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్‌తో పాటు కండక్టర్లు, డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ..

**- సింగిల్ విండో సొసైటి భవనంపై జాతీయ జెండాను ఆవిష్కరించిన అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి.**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగిల్ విండో సొసైటీ భవనంపై జాతీయ జెండాను సింగిల్ విండో సొసైటీ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య విలువలను, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సొసైటీ వైస్ చైర్మన్ జంగిడి సత్తయ్య, డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డితో పాటు పలువురు సొసైటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం"



**బలగం టీవీ, వేములవాడ:**

జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17న వేములవాడ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

జాతీయ సమైక్యత, సామాజిక ఐక్యత, తెలంగాణ గౌరవాన్ని కాపాడుతూ ప్రజల మధ్య సోదరభావం మరింత బలోపేతం కావాలని నాయకులు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రామతీర్థపు రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, ఏస తిరుపతి, వెంకట్ రెడ్డి, సిరిగిరి చందు, కొండ కనకయ్య, ఏనుగు తిరుపతి రెడ్డి, సురేందర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, జోగిని శంకర్, కందుల క్రాంతి, రేగుల రాజేశం, సుంకపాక రాజు, గోలి మహేష్, నిమ్మశెట్టి రాజు, గుడిసె సదానందం, ఉల్లెందుల అంజయ్య, మామిండ్ల కనకరాజు, ఐలవేని రాజేందర్, గోస్కుల నర్సయ్య, జంగిటి సంజీవ్, ప్రేమ్ చారి, పోతు అనిల్, అంజత్ పాషా, ఉమర్, గుడిసె దేవరాజు, పులి రవి, అసద్, అనిల్ కుమార్, రాధాకిషన్ రావు, రాంబాబు, భూపేందర్ రెడ్డి, నరేష్, భాస్కర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నూతన యూనిఫార్మ్స్, బ్యాగుల పంపిణీ..

**బలగం టీవీ, వేములవాడ:**

వేములవాడ అర్బన్ మండలంలోని నాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నూతన యూనిఫార్మ్స్, బ్యాగులను వార్డు కౌన్సిలర్లు వాసాల లావణ్య శ్రీనివాస్, కాశ శ్రీనివాస్‌లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాక్స్ మాజీ చైర్మన్ సల్మాన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వత్సల, ఉపాధ్యాయులు ఉమాదేవి, రజిత, వినయ్ కుమార్, శైలజ, సన తదితరులు పాల్గొన్నారు.





# వైభవ్ సూర్యవంశీకి మళ్లీ నిరాశే

**తుది జట్టులో ఒకే ఒక్క మార్పు చేసిన టీమిండియా**

**బలగం టీవీ, హైదరాబాద్**

అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న మూడు టీ20ల సిరీస్‌లోని ఆఖరి మ్యాచ్‌లో టాస్ గెలిచిన అఫ్గాన్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. ఇప్పటికే సిరీస్ కైవసం చేసుకున్న భారత్.. ఈ తుది పోరులో బెంచ్ ఆటగాళ్లకు పెద్దపీట వేస్తుందని భావించినప్పటికీ, కేవలం ఒకే ఒక్క మార్పుతో బరిలోకి దిగడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది.

వైభవ్‌కు దక్కని అవకాశం

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీని తుది జట్టులోకి తీసుకుంటారని అంతా భావించినా ఆయనకు మళ్లీ నిరాశే ఎదురైంది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అర్ష్‌దీప్ సింగ్ స్థానంలో యశ్ ఠాకూర్‌ను మాత్రమే తుది జట్టులోకి తీసుకుంటున్నట్లు తెలిపాడు. ఓపెనింగ్ కాంబినేషన్‌ను మార్చకూడదనే ఉద్దేశంతో వైభవ్‌ను కేవలం బ్యాకప్ ఓపెనర్‌గానే మేనేజ్‌మెంట్ పరిగణిస్తున్నట్లు స్పష్టమవుతోంది.



# రద్దయిన టీమిండియా క్రికెటర్ నిశ్చితార్థం!

**సోషల్ మీడియా వేదికగా వెల్లడించిన నటి ఆకృతి అగర్వాల్; పరస్పర అంగీకారంతోనే నిర్ణయమంటూ పోస్ట్**

**బలగం టీవీ, హైదరాబాద్**

భారత క్రికెటర్ పృథ్వీ షా వ్యక్తిగత జీవితంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఏడాది మార్చిలో నటి ఆకృతి అగర్వాల్‌తో అతనికి జరిగిన నిశ్చితార్థం రద్దయినట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడైంది. ఇరువైపులా ఆలోచనలు, లక్ష్యాలు వేరుగా ఉండటంతోనే పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు ఆకృతి అగర్వాల్ గురువారం తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్పష్టం చేశారు.

'మా దారులు వేరు'.. ఆకృతి భావోద్వేగం

ఈ సందర్భంగా ఆకృతి సోషల్ మీడియాలో స్పందిస్తూ — "భవిష్యత్తుపై మా ఆలోచనలు, లక్ష్యాలు భిన్నంగా ఉండటంతో నిశ్చితార్థాన్ని రద్దు చేసుకుంటున్నాం. ఒకరినొకరం ఎంతగానో గౌరవించుకున్నా, ఇద్దరి బాధ్యతల దృష్ట్యా వేర్వేరుగా ముందుకు సాగడమే శ్రేయస్కరమని భావించాం. ఈ కష్టసమయంలో మా ప్రైవసీని గౌరవించాలని, లేనిపోని ఊహాగానాలు చేయవద్దని కోరుతున్నాను" అని పేర్కొన్నారు.

ఫొటోలు తొలగించిన పృథ్వీ షా: ఈ వ్యవహారంపై పృథ్వీ షా ఎలాంటి బహిరంగ ప్రకటన చేయనప్పటికీ, తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి ఆకృతితో ఉన్న ఎంగేజ్‌మెంట్ ఫొటోలన్నింటినీ తొలగించాడు.

రెండు నెలలుగా రూమర్లు: జూన్ నెలలోనే ఆకృతి పెట్టిన ఓ సందేహాస్పద ఇన్‌స్టా పోస్ట్‌తో వీరిద్దరూ విడిపోతున్నారంటూ ప్రచారం సాగింది. ఆ సమయంలో ఆమె స్పందిస్తూ అవన్నీ రూమర్లని కొట్టిపారేసినప్పటికీ, తాజాగా నిశ్చితార్థం రద్దయినట్లు అధికారికంగా ప్రకటించారు.



# ముగియనున్న అజిత్ అగార్కర్ పదవీకాలం!

**ఎక్స్‌టెన్షన్ లేనట్లేనని బిసిసిఐ వర్గాల సమాచారం; రేసులో మాజీ క్రికెటర్లు పార్థివ్ పటేల్, ప్రజ్ఞాన్ ఓజా**

**బలగం టీవీ, హైదరాబాద్**

భారత సీనియర్ పురుషుల క్రికెట్ జట్టు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయన కాంట్రాక్ట్‌ను బిసిసిఐ పొడిగించే అవకాశాలు కనిపించడం లేదని, ఆ పోస్టు నుంచి ఆయనను తప్పించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

**శుక్రవారం 'బిసిసిఐ ఏజిఎమ్'లో నిర్ణయం**

వచ్చే ఏడాది వరల్డ్ కప్ వరకు అగార్కర్ కాంట్రాక్ట్‌ను పొడిగిస్తారని ప్రచారం జరిగినప్పటికీ, ఆయన పదవీకాలం ముగిసినట్లేనని బిసిసిఐ వర్గాలు పేర్కొంటున్నాయి. బుధవారం నాటి ఎంపిక సమావేశమే చీఫ్ సెలెక్టర్‌గా ఆయనకు చివరిదని భావిస్తున్నారు.

ఏజిఎమ్‌లో స్పష్టత: శుక్రవారం జరగనున్న బిసిసిఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో (AGM) అగార్కర్ భవిష్యత్తుపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

రేసులో పార్థివ్ పటేల్, ప్రజ్ఞాన్ ఓజా: సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ రేసులో మాజీ వికెట్ కీపర్ పార్థివ్ పటేల్, మాజీ స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజాల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఐపీఎల్‌లో మూడుసార్లు విజేతలుగా నిలిచిన అనుభవం వీరిద్దరికీ ఉంది.



# బీసీల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు అవసరం..

**- ఎంపీ ఆర్. కృష్ణయ్యతో మ్యాకల పర్శరాములు భేటీ**

**బలగం టీవీ, హైదరాబాద్:**

బీసీల సమస్యలు, హక్కులు, సామాజిక న్యాయం, బీసీ రిజర్వేషన్లపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యతో రాజన్న సిరిసిల్ల జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మ్యాకల పర్శరాములు భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుత బీసీ సమస్యలు, బీసీల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, బీసీ రిజర్వేషన్లు తదితర అంశాలపై చర్చించారు. అలాగే భవిష్యత్‌లో బీసీల హక్కుల సాధన కోసం చేపట్టాల్సిన పలు ఉద్యమాలపై ఇరువురు నేతలు చర్చించారు.

బీసీల హక్కుల సాధన కోసం ఐక్యంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా చర్చించారు. బీసీల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ గడ్డం నరేష్, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.